# ప్రజావాణి కి 58 ధరఖాస్తులు

- చివరి వ్యక్తి కి సంక్షేమ పథకాలు అందాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 25 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10


# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు 100 మంది సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులలో ఏప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు ,భూ సమస్యలు, పెన్షన్ మంజూరి, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలపై వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజావాణి దరఖాస్తులు అన్ని స్థాయిలలో జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకి తెలియజేయాలని చెప్పారు. "దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల

వివరాలు 7లో..

## ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

గడిచిన సంవత్సర కాలంలో వివిద కేసుల్లో ఒకరికి ఉరి శిక్ష, 17 మందికి జీవిత ఖైదు

నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు



**నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో

# ప్రపంచ క్షయ దినోత్సవం

- క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్







**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 24(ప్రజాజ్యోతి):**ప్రపంచ క్షయ దినోత్సవం సందర్బంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిక్షయ్ సివిర్ లో భాగంగా డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు జరిగిన 100 రోజుల కార్యక్రమంలో దుర్భలమైన స్థితిలో ఉన్న 1,03,655 మందికి గాను 1,13,961 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేశామని అందులో 17838 అనుమానతులను గుర్తించి ఎక్స్ రే ద్వారా,ఎన్ఏఏటి ద్వారా టెస్ట్ లు చేసి 491 మందిని టి బి రోగులను గుర్తించామని ఇప్పటి వరకు జిల్లాలో నెలకి రూ.1000 చొప్పున 6 నెలలకి రూ.6000 లను 1911 మందికి రూ.85,01,500 లబ్ధిదారుల అకౌంట్ లో వేయటం జరిగిందని 1983 మందికి న్యూట్రిషన్ కిట్లు అందజేశామని వారికి టాబ్లెట్స్,న్యూట్రిషన్ కిట్స్ అందజేశామని చికిత్సను 6 నెలలు కొనసాగేలా ఆశవర్కర్లు,ఎ యన్ యమ్ లు,మెడికల్ అధికారులు తరుచుగా మాట్లాడాలని తెలిపారు.ప్రతి ఒక్కరికి టి బి నుండి విముక్తి కల్పించి సూర్యాపేట జిల్లాను టి బి రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాశాఖ తో పాటు అన్ని శాఖ లు సమన్వయము చేసుకుంటూ ప్రజలలో అవగాహనా కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.తదుపరి జాతీయ క్షయ నిర్మూలన ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరిచే చేపించారు.నిక్షయ్ సివిర్ కార్యక్రమం లో మంచిగా విధులు నిర్వహించిన 18-మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకి,6-సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్లకి,3-సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్లకి,1-డిస్ట్రిక్ట్ ప్రెవేట్ పబ్లిక్ మేనేజ్మెంట్,1-డేటా ఎంట్రీ ఆపరేటర్ కి స్టేట్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిపికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,డి యమ్ హెచ్ ఓ అశోక్,డి పి ఓ యాదయ్య,డి ఈ ఓ అశోక్,సి పి ఓ కిషన్,సంక్షేమ అధికారులు లత,శంకర్,జగదీశ్వర్ రెడ్డి,అధికారులు,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను సన్మానించిన సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):** ఎంఎల్ఏ ల కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన శంకర్ నాయక్ ఆహోదా లో మొదటి సారి సోమ వారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలోకి రావడం తో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తోపాటు పలువురు అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు .పూల బొకే,సంత్ సేవలాల్ చిత్ర పటం అందజేశారు శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసశర్మ, తహశీల్దార్లు హరిబాబు, జవహర్ లాల్, పుష్పాలత,సురేష్,ఎంపిడిఓ శేషగిరి శర్మ,వ్యవసాయ అధికారి సైదా నాయక్, విద్యాశాఖ అధికారులు బాలాజీ,బాలు నాయక్ ఆర్ఐ లు రామకృష్ణ , సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు గాజులశ్రీనివాస్,జమాల్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి: మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు,మార్చి 24(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి చెందాయని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.సోమవారం నిడమనూరు మండలంలోని బంటువారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ జి ఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.అదేవిధంగా అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి,నర్సింగ్ విజయ్,ముంగిశివమారయ్య ,మార్కెట్ కమిటి డైరక్టర్ శేఖర్ రెడ్డి,రాష్ట యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు ఐతగోని మధు గౌడ్,తదితరులు, పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ లో ర్యాంక్ సాధించిన జోబీయా అజీమ్



**భువనగిరి,మార్చ్ 24 (ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణం లోని శ్రీ చైతన్య,టెక్నో పాఠశాల కు చెందిన,6వ తరగతి విద్యార్థిని జోబియా అజీమ్,కు ఒలంపియాడ్ లో ఆల్ ఇండియా 461,ర్యాంక్ సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు తల్లిదండ్రులు హర్షం,వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే టాలెంట్ టెస్టులలో పాల్గొనడం తో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

# మహిళా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు .

**:- మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు**

**మునగాల మార్చి 24 (ప్రజా జ్యోతి):-**
2024-25 సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మునగాల మండలానికి 1. చేతితో లేదా బ్యాటరీ తో మందు కొట్టే పంపులు = 52. పవర్ / తైవాన్ స్ప్రేయర్లు = 53. రొటొవెటర్లు =2
4. సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ = 15. ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు ( కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి) =4 వచ్చాయి. కావున ఆసక్తిగల మహిళా రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో 50 శాతం సబ్సిడీ తో పనిముట్లు పొందడానికి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరుతున్నాము.

**దరఖాస్తు చేసుకోవడానికి కావలసినవి**

1. మహిళా రైతు కొత్త పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్2. మహిళా రైతు ఆధార్ కార్డు జిరాక్స్3. ఒకవేళ ట్రాక్టర్ పనిముట్లు అయితే మహిళ పేరుతో ఉన్న ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్4. ఆ మహిళ యొక్క రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 5. దరఖాస్తు ఫారం తో పాటు పైన తెలిపిన జిరాక్సు తీసుకొని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం మునగాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# తాటికోల్ గ్రామంలో సండ్ టాక్స్ ని నిలిపివేయాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

**- స్పందించిన మైనింగ్ ఏ డి, వెంటనే నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ**





**దేవరకొండ, మార్చి 24(ప్రజా జ్యోతి )**తాటికొల్ గ్రామంలో సండ్ టాక్స్ ని నిలిపివేయాలని గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు... వినతిపత్రం పరిశీలించి టి ఎస్ ఎం డి నల్లగొండ ఏడి జాకోబ్ వెంటనే స్పందించి సండ్ టాక్స్ ని నిలిపివేయాలని ఉత్తర్వులు జరిచేశారు..ఈ సందర్భంగా ఏ డి జాకోబ్ దరఖాస్తుదారులతో మాట్లాడారు.. అక్రమ ఇసుకను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలదేనని అన్నారు.. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాటికొల్ గ్రామ సహజవనరు అయిన ఇసుకను ప్రభుత్వం వారు సండ్ టాక్స్ కు అనుమతి ఇవ్వడం జరిగినది. ఇట్టి ఇసుకను తీయడం వలన భూగర్భజలాలు తగ్గి త్రాగునీరు, సాగునీరు కొరత ఏర్పడుతుంది. గ్రామములో సుమారు ఏడు వేల జనాభా కలదు. ఈ జనాభాలో దాదాపు 1000 మంది వాగులో ఉన్న బోర్ వాటర్ ద్వారా 500 ఎకరాలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అదేవిదముగా వాగులో వున్నా ఎనిమిది బోర్ల ద్వారా గ్రామ ప్రజలు త్రాగడానికి, ఇతర అవసరాలకు నీటిని పొందుతున్నాము. సండ్ టాక్స్ ఆన్ లైన్ చేయడం ద్వారా త్రాగునీటికి కొరత ఏర్పడుతుంది. గతంలో కూడా ఇలాంటివి చేయగా తమరికి ఫిర్యాదు చేసినాము. ఫిర్యాదును పరిశీలించి, ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని ఆర్డర్ చేసి ఉన్నారు. ప్రస్తుతం మరల సండ్ టాక్స్ ఆన్ లైన్ ను వెబ్ సైట్ నందు పొందు పరచడం జరిగినది. ఇట్టి విషయము గ్రామస్తులకు గాని, గ్రామ పంచాయితీకి గాని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామ కార్యదర్శి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగినది. ఇసుక ఆన్లైన్ కావడం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి, త్రాగునీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకొని కరువు పరిస్థితులు ఏర్పడడం జరుగుతుంది.. ఈ సందర్భంగా మా అభ్యర్థనను స్వీకరించి వెంటనే సాండ్ టాక్స్ ను రద్దు చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరుపాకుల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, జూలూరు రేణు గౌడ్,బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు,దమ్మోజు కనకచారి,పల్స కాటం గౌడ్,పాలకూర్ల బాలయ్య,చల్లమల అంజయ్య, విజయ్,ఎరుకల బాలరాజ్, ఎరుకల అశోక్, మరుపాకుల సురేష్,హన్మంత్ మధు,జూలూరు ఆంజనేయులు,జూలూరు ముత్యాలు, జూలూరు ధనరాజ్, పల్స అంజి,జూలూరు రాకేష్,గిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు

# మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి


## మాలల ఆత్మగౌరవ సభ కరపత్రం ఆవిష్కరణ మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ



**కోదాడ టౌన్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**
ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 29న సూర్యాపేట జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలో ఆత్మగౌరవ సభకు సంబంధించిన కరపత్రాన్ని మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం కన్వీనర్ గుజ్జు ఆంజనేయులు, నడిగూడెం మండల మాల మహానాడు అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్, మహిళా నాయకురాలు అరుణ, ఇంద్రజ, వీరబాబు, నాగరాజు, సాయి, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కి లేదు

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్



**చిలుకూరు, మార్చి 24 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా చిలుకూరు కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్ పై మండిపడిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ సభలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు . ఈ సందర్భంగామండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రెస్ మీట్ లో,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్ మాట్లాడుతూ.అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శించే స్థాయి కానీ అర్హత కానీ కేటీఆర్ కి లేదని. పదేళ్ల పరిపాలనలో ఇచ్చిన హామీలు ఇచ్చినట్టుగానే మిగిల్చి తెలంగాణను అప్పుల పాలు చేసి పురుగులా పీల్చుకుతిన్న వైనం కల్వకుంట్ల కుటుంబాన్నిదని పేర్కొన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేస్తున్న నిర్విరామ అభివృద్ధిపై అసూయతో తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ దిష్టిబొమ్మ తగలబెట్టడం కోసం దిష్టిబొమ్మ తయారీకి మూగ జివాలు తినే మోపు గడ్డినీ వృధా చేయడం ఇష్టంలేక కేటీఆర్ చిత్రపటాలను వినూత్న రీతిలో చేతితో చించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ నాయకులు దొంతగాని నరసింహారావు, కొండ నరేష్, గుండు వినయ్ సోషల్ మీడియా వారియర్స్ సుమంత్ షరీఫ్, యడవల్లి వెంకటేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**- డాక్టర్ బి వినయ్ కుమార్ రేపాల ప్రాథమిక వైద్యాధికారి.**

**మునగాల మార్చి 24 (ప్రజా జ్యోతి):**-సోమవారం ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో ర్యాలి, ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ టీ. బి వ్యాధి తుంపర్ల, గాలి ద్వారా ఒకరి నుండి ఒకరి మరొకరికి వ్యాప్తి చెందే వ్యాధి అని వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వాడితే పూర్తిగా నయమయ్యే జబ్బు టీ.బి అని తెలిపారు. వ్యాధి లక్షణాలు వారం పాటు ఎడతెరపి లేకుండా తెమడతో దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం,ఆయాసం, ఛాతీలో మంట వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్లయితే ల్యాబ్ ద్వారా లేదా ఎక్స్ రే ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు వాడాలని కోరారు. వ్యాధి బారిన పడిన వారు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలనీ, మందులు సక్రమంగా వాడాలని సూచించారు. భారత




దేశం నుండి 2030వ సంవ్సరం వరకు టీ.బి నీ పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు సూపర్వైజర్ బి జయమ్మ నర్సింగ్ ఆఫీసర్ సునీత ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర ఏఎన్ఎంలు బి. పద్మ, కె. పద్మ, మెడిసిన మెట్ల నరసమ్మ, ఆశా వర్కర్లు సుధా,జ్యోతి, వెంకటమ్మలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకపక్షాల విఫలం: సీపీఎం నాయకులు




**చిట్యాల మార్చి 24(ప్రజా జ్యోతి)**ప్రజా సమస్యలు పరిష్కారించటంలో పాలక పక్షాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు విమర్శించారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదని అన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసా తోపాటు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించక పోవడం వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయని అన్నారు.ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని కోరారు.పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది వేల రూపాయలు ఇచ్చి, ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్టీ సీనియర్ నాయకులు పామును గుళ్ళ అచ్చాలు ,మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను,బొబ్బిలి సుధాకర్ రెడ్డి., ఐతరాజు నర్సింహ,పంది నరేష్,లడే రాములు, పంది నరేష్,నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య, మామిడి రాములు,దేశబోయిన సరస్వతి, నర్సింహ ,కోనేటి రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి,అరూరి శంభయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్. హెచ్.పి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి..

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..**

**భువనగిరి,మార్చ్ 24(ప్రజాజ్యోతి)** మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం.ఎల్. హెచ్ .పి.) ఉద్యోగులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఏఐటీయూసీ అనుబంధం) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ ఎం మనోహర్ గారికి వినతిపత్రం సమర్పించచన అనంతరం శాలువాతో సత్కరించి పూల మొక్కను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని అన్నారు. ఎం. ఎల్ హెచ్. పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44వేలు ఇవ్వవ లసి ఉండగా కేవలం 29 వేల జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు. 6 నెలలు వేతనంతో కూడిన ప్రసుతి సెలవులు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన



డిమాండ్ చేశారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఎఐటి యూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుం దని తెలియజేశారు. వెంటనే స్పందించిన డిఎంహెచ్ఓ %ణతీ%. మనోహర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎల్. హెచ్. పి ఉద్యోగుల సంఘ%శీ% జిల్లా అధ్యక్షురాలు బి. విజయ,ఉపాధ్యక్షురాలు చైతన్య,లావణ్య,ప్రధాన కార్యదర్శి ఎం.జోష్నా సహాయ కార్యదర్శి అనూష అన్నపూర్ణ కోశాధికారిగా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొని గాయపడిన ఇద్దరిలో ఒకరి మృతి



**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఇరువురి లో ఒకరు మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య కథనం మేరకు మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి జానకిరాములు (50), బచ్చు శ్రీను లు ధాన్యం అమ్మేందుకు ట్రాక్టర్లో కీర్తి రైస్ మిల్లు వద్దకు చేరుకున్నారు. సీరియల్ లో బండి నిలిపి సమీపం లోని హోటల్ లో భోజనం ముగించుకుని రాత్రి సమయంలో తిరిగి బండి వద్దకు వెళ్లే క్రమంలో నార్కెట్ పల్లి - అద్దంకి హైవే దాటుతుండగా హైదరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా వెనుక నుండి వారిని ఢీకొట్టడంతో ఇరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. సమీపంలోని రైతులు చికిత్స కోసం 108లో ఏరియా ఆసుపత్రికి తరలించగా జానకిరాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతిని కుమారుడు దాసరి నాగ సైదులు ఇచ్చిన ఫిర్యాదు పై లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ విజయవాడ మొగులూరు కు చెందిన రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వం తరఫున అందించే ఇఫ్తార్ విందులో మైనారిటీ లు హాజరు కావాలి

**- ఆర్డీఓ కృష్ణ రెడ్డి**



**భువనగిరి,మార్చ్ 24 ప్రజాజ్యోతి** రంజాన్ ఏర్పాట్ల పై ఆర్డీఓ కార్యాలయం లో ముస్లిం మైనారిటీ లతో సమావేశం నిర్వహించిన ఆర్డీఓ కృష్ణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా,కాంగ్రెస్ ప్రభుత్వం ,తరఫున ముస్లిం మైనారిటీ లకు ఈనెల 28వ తేదీన శుక్రవారం,స్థానిక వై ఎస్ ఆర్ గార్డెన్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు కానున్నారని ముస్లిం లు అధిక సంఖ్యలో ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహెసిల్దార్ అంజిరెడ్డిమైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు



**ఆత్మకూరు ఎం మార్చ్ 24(ప్రజా జ్యోతి)**ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేష్ సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతుండగా రమేష్ కుటుంబానికి పదో తరగతి స్నేహితులు 2005-2006 మిత్రుల ఆధ్వర్యంలో వారికి 56,500 /-రూ.లు నగదు ఆర్థిక స హాయాన్ని అందచేసి ప్రగాఢ సానుబూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ.మహే ాష్ పి.శేఖర్ ఆర్.శ్రీశైలం ఏ.సతీష్,టీ. వెంకటేష్ ఎం.మహేష్, వెంకటేష్ , పి.రవీందర్ రెడ్డి , కే.ఆంజనేయులు ఎన్ .నరేష్ మహేష్, బిక్షపతి పాల్గొన్నారు.

# మహిళా రైతుల కు 50% శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు



**చిట్యాల మార్చి 24(ప్రజా జ్యోతి)** వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్.ఎమ్.ఏ.ఏమ్ పథకం ద్వారా మహిళ రైతులకు 50% రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలగ రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు మూడు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు కలిపి సమీప రైతువేదికలో ఇవ్వగలరని ఈ అవకాశము ఈనెల 26 వరకు మాత్రమే ఉన్నదని ముఖ్యంగా

1)బ్యాటరీతో కూడిన చేతిపంపు స్ప్రేయర్ జనరల్ -5,ఎస్సి-1

2) పవర్ ఆఫ్ స్నాక్స్ ఫెయిర్ జనరల్-6,ఎస్సి-1

3) రోటవేటర్ జనరల్-3,ఏస్సి-14) సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ జనరల్-1,ఎస్టీ-1

5) డిస్క్ హారో,కల్టివేటర్, ఎమ్ బీ నాగలి కేజ్ వీల్స్ రోటో ఫడ్లర్ జనరల్-3,ఎస్సీ-16) బ్రష్ కట్టర్ జనరల్-1 ట్రాక్టర్ సంబంధింత పనిముట్లు మాత్రమే కలవు అని చిట్యాల మండలం వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు.

# క్షయ రహిత సమాజానికి కృషి

## - రావులపల్లి పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి



తుంగతుర్తి, మార్చి 24,(ప్రజా జ్యోతి):క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని రావులపల్లి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్షయవ్యా?ధికి కారణమైన బాక్టీరియాను 1882లో కనుగొన్న శాస్త్రవేత్త రాబర్ట్ కాక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ.. ప్రజల్లో క్షయ నివారణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోషకాహార లోపం, వ్యాధి నివారణ శక్తి లోపం కారణంగా టీబీ వ్యాధి వ్యాప్తి జరుగుతుందన్నారు. టీబీ వ్యాధి తుంపర్ల, గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందే వ్యాధి అని, అట్టి వ్యాధిని సకాలంలో గుర్తించి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మందులు వాడాలని తెలిపారు.క్షయ వ్యాధి లక్షణాలైన దగ్గు, రెండు వారాల పాటు జ్వరం, బరువు తగ్గడం, నోటి నుంచి రక్తం కారడం వంటివి జరిగితే తక్షణం వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరు నెలల పాటు మందులు వాడటం వల్ల వ్యాధిని నియంత్రించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ రవికుమార్, సూపర్వైజర్ రసాల్బి, ఎం.ఎల్.హెచ్.పి లు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## భార్య మందలించటంతో అదృశ్యమైన భర్త



మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ): నిత్యం మద్యం తాగుతున్నావు అంటూ భర్తను భార్య మందలించడంతో అతను విడివిడిచి వెళ్లిపోయిన సంఘటన సోమవారం మిర్యాలగూడ మండలం లోని అవంతిపురం లో వెలుగు చూసింది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం అవంతిపురం గ్రామానికి చెందిన పర్వతం రమణ, యశోద లు భార్యాభర్తలు. ఈనెల 18 న మద్యం తాగి ఇంటికి వచ్చిన భర్తను భార్య నిలదీసింది దీంతో అదే రోజు అర్ధరాత్రి రమణ చెప్పా పెట్టకుండా ఇంటి నుండి మాయం అయిపో యాడు. బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించక పోవ డంతో సోమవారం యశోద రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకుని అతన్ని వెతికే పనిలో పడ్డారు పోలీసులు. అతను ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ లక్ష్మయ్య కోరారు.

# క్రీడాకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం ,మార్చి 24, ప్రజా జ్యోతి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నడిగూడెం గ్రామానికి చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు, డివిఎంసిసి టీం సభ్యులు మునగలేటి వెంకన్న కుటుంబ సభ్యులకు డివిఎంసిసి క్రికెట్ క్రీడాకారులు 24 వేల రూపాయల ఆర్థిక సహాయంను ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో మృతుడి నివాసంలో జరిగిన దిశ దన కర్మలో మాజీ సర్పంచ్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు దున్న సుధాకర్, డివిఎంసిసి వ్యవస్థాపకులు దున్న శ్రీనివాస్ లు క్రీడాకారులతో కలిసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు వెంకన్న డివిఎంసిసి క్రికెట్ జట్టు క్రీడాకారుడుగా ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా అనేక పోటీలలో పాల్గొని మంచి బౌలర్ గా పేరు సంపాదించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు చక్రవర్తి, దున్న సురేష్, పాతకోట్ల నాగరాజు, పల్లపు నాగేశ్వరరావు,



పాతకోట్ల ప్రకాష్, కలకొండ సృజన్, ఏపూరి సుధీర్ కుమార్,దున్నా ప్రవీణ్,పాతకోట్ల రవి, గ్రామస్తులు దున్నా లింగయ్య,వల్లెపు శ్రీను, దేవరంగుల వీరన్న, పల్లపు తిరుమలేష్, కుటుంబ సభ్యులు అజయ్, విజయ్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇమ్మడి శ్రవణ్ కు నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే వేముల

### రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మంత్రి



చిట్యాల మార్చి 24(ప్రజా జ్యోతి)చిట్యాల మున్సిపాలిటీలో 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నాడు ఇమ్మడి శ్రవణ్ అనారోగ్యంతో మరణించగా ఆయన పారదేవదేహాన్నికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి అండదండగా ఉంటారని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, జడల చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్,బోడ స్వామి,వనమా వెంకటేశ్వర్లు,ఇమ్మడి వెంకన్న,ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### -శ్రీ చైతన్య టెక్నో పాఠశాల పై జరిమాన విధించాలి

### -ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్



హుజూర్ నగర్ మార్చి 24 (ప్రజా జ్యోతి)విద్యుత్ ను అనధికారికంగా ఉపయోగిస్తూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమ గాని నరేందర్ గౌడ్ అన్నారు.సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు నరేంద్ర ఆధ్వర్యంలో విద్యుత్ ఏ ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యం కరెంటు సర్వీస్ నెంబర్: 4290111084 మరియు యూనిక్ సర్వీస్ నెంబర్:107478169 గల విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ ను ఒక కిలో వాట్ కు అనుమతి తీసుకొని, గరిష్టంగా నెలలో ఒక కిలోవాట్ కరెంట్ ఉపయోగించుకోవాల్సినప్పటికీ, 2024 డిసెంబర్ నెలలో 4.24 కిలో వాట్స్, 2025 జనవరి నెలలో 4.86 కిలో వాట్స్ మరియు ఫిబ్రవరి నెలలో 6.04 కిలో వాట్స్ విద్యుత్ ను అనధికారికంగా ఉపయోగిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని జరిమాన విధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదే నరసయ్య, సామాజిక కార్యకర్తలు ఠాగూర్, లింగం కృష్ణ, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలను అరెస్టు చేయటం అన్యాయం.



నడిగూడెం, మార్చి 24, ప్రజా జ్యోతి: తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆశలతో వెట్టి చాకిరి చేపిస్తూ.. పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదని, ప్రభుత్వం ఆశా లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సునీత, శ్రీలక్ష్మి ఉన్నారు.

# మార్చి 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి ములకలపల్లి రాములు.

నడిగూడెం మార్చి 24, ప్రజా జ్యోతి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న చల్లో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు సోమవారం నడిగూడెం అమరవీరుల భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశం రేఖ తిరుపతి అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశాన్ని ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి 15 మాసాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క హామీ అమలు జరగలేదని ఆయన విమర్శించారు జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా సర్వే చేసి సమస్యల పైన స్థానిక తహసిల్దార్ గారికి సమస్యలు విన్నవించిన కనీసం పరిష్కారాలు చెప్పలేదని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వచ్చిన హామీలు అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామాల్లో అనేక సమస్యలు ఆపస్మృతం ఉన్నాయని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల సాధన కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేలాదిగా ప్రజలు దరఖాస్తులతో రావాలని ఆయన పిలుపునిచ్చారు జిల్లా వ్యాప్తంగా కరువు సమస్యలు ఏర్పడ్డాయని మంచినీరు త్రాగునీరు సమస్య తీవ్రమవుతుందని ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు సమస్యల సాధన కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడి లో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులకు కోరుట్ల శీను. వీరాంజనేయులు సంపత్ పిచ్చయ్య కేశ గాని భద్రయ్య వీరబోయిన సైదులు ఎస్ కె లతీఫ్ బాబు తదితరులు పాల్గొన్నారు....



# కూలీలకు దినసరి వేతనం రూ.300 పడే విధంగా పని చేయించాలి

- పని ప్రదేశంలో కూలీలకు నీడ, నీళ్ల సౌకర్యం కల్పించాలి
- వర్క్ సైట్ బోర్డు ఏర్పాటు చేయాలి
- మస్టర్ లో ఎలాంటి కొట్టివేతలు ఉండకూడదు
- గత ఏడాదిలో పనులకు చెల్లించిన రూ.2 కోట్ల 74 లక్షల 36 వేల 7వందల 37...
- అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నవీన్ కుమార్



**నాంపల్లి,మార్చి,24(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక కార్యక్రమం అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ పనులు ఏప్రిల్ 01,2023 నుండి మార్చి 31,2024 మధ్యకాలంలో జరిగిన 418 రకాల ఉపాధి హామీ పనులకు గాను కూలీలకు, మెటీరియల్ కు చెల్లించిన మొత్తం రూ.2 కోట్ల 74 లక్షల 36వేల 7వందల 37 చెల్లించినవి. సంబంధిత అధికారులు ప్రజా వేదికలో వివరాలు సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ ఈ ఏడాది వేసవికాలంలో జరుగుతున్న పనులకు పని ప్రదేశంలో నీడ, నీళ్ల ఏర్పాటు చేయాలి. కూలీలకు దినసరి వేతనం రూ.300 వచ్చే విధంగా పని చేయించాలి. గ్రామపంచాయతీలో వన మహోత్సవం రికార్డులు నిర్వహించాలి. రోజ్ గార్ దివాస్, ప్రతినెల నాలుగవ శుక్రవారం నిర్వహించి, రిజిస్టర్ నిర్వహించాలి. మస్టర్ లో ఎలాంటి కొట్టివేతలు ఉండకూడదు. పనికి వచ్చే వారి నుండి డిమాండ్ ఫారాలు తీసుకొని డిమాండ్ పెట్టి పనులు కల్పించాలి.కూలీలకు పనులు కల్పించుటకు కొత్త పనులు ఎప్పటికప్పుడు గుర్తించి అంచనాలు తయారు చేయాలి. పనులు చేసిన వాటికి వర్క్ సైటు బోర్డు ఏర్పాటు చేయాలి. జూన్ మాసం వరకు నర్సరీలో మొక్కలు నాటుటకు సిద్ధంగా ఉంచాలి. పంచాయతీ కార్యదర్శితో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ విజిట్ చేసి లేబర్ బడ్జెట్ 100% పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ ఏపీడి యామిని,నాంపల్లి ఎంపీడీవో పీవీఎస్ రామకృష్ణ శర్మ, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ గుంటుక వెంకటేశం, ఎస్ఆర్పి సురేష్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు.

# పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా షేక్ రసూల్ మియా ఎంపిక



**కోదాడ టౌన్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష మరియు ఓరల్ ప్రజంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో 129 రాంక్ సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయి స్విమ్మర్ గా, కబడ్డీ ప్లేయర్ గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్%ఉ% అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో “శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ మరియు అధిక-తీవ్రత విరామ శిక్షణ యొక్క వివిక్త మరియు మిశ్రమ ప్రభావాలు”.సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కో-గైడ్ గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తారు అని, తనను పీ.హెచ్.డీ చేయమని ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హస్సన్ జాని కు మరియు కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# సమాజ సేవకు గుర్తింపు సేవ రత్న అవార్డు, ఉగాది పురస్కార్ అందుకున్న పసుపు నూరి వీరేశం

- పసుపనూరి వీరేశమును సన్మానిస్తున్న నిర్వాహకులు



**ఆలేరు, మార్చి 24 (ప్రజాజ్యోతి):**సర్వేజన సుఖినోభవంతు జాతీయ సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు సుందరయ్య కళా భవనంలో జరిగిన జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవంలో సమాజ సేవలో విశేషంగా సేవలు అందించిన ఆలేరు పట్టణానికి చెందిన పసుపు నూరి వీరేశంకు సేవ రత్న అవార్డు, ఉగాది పురస్కార్ అందుకున్నారు. ఈ పురస్కారాలను రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ గారు మరియు దైవజ్ఞ శర్మ గారు చేతుల మీదుగా ప్రదానం చేశారు.సేవా కార్యక్రమాల్లో విశేషమైన పాత్ర వహించారు. గతంలో అన్నదానాలు, వస్త్రదానాలు, రక్తదాన శిబిరాలు, చలివేంద్రాలు నిర్వహించడం ద్వారా సమాజానికి ఎంతో ఉపయోగకరమైన సేవలు అందించిన వీరేశం కరోనా సమయంలో కూడా బాధితులకు సేవలందిస్తూ ప్రజలకు అండగా నిలిచారు. అదేవిధంగా, ఆలేరు ప్రాంతంలోని ప్రధాన సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేశారు.ఈ అవార్డుల ద్వారా సమాజ సేవలో పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం లభించడమే కాకుండా, మరెందరో ముందుకు వచ్చేలా స్ఫూర్తి కలుగుతుందని వీరేశం పేర్కొన్నారు. సేవ రంగంలో మరింత మంది ముందుకు రావాలని కోరుకుంటూ, సర్వేజన సుఖినోభవంతు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లిన ఆశావర్కర్లు

-ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వినతి



**నిడమనూరు,మార్చి24(ప్రజాజ్యోతి):** ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆశావర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నిడమనూరు మండల అధ్యక్షురాలు బారెడ్డి అనుషారెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలన్నారు.ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు.అదేవిధంగా సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మమత, ఉపాధ్యక్షురాలు ధనమ్మ,విజయలక్ష్మి, గోవిందమ్మ, నాగమణి,సలోమి, సుజాత,మంజుల,సుశీల,షహీనా,అండాలు,కమలమ్మ,యశోద, శశికళ, లక్ష్మీ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

మందనపల్లిలో భగత్ సింగ్ ఘనంగా వర్ధంతి సభ

# మార్చి 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి ములకలపల్లి రాములు.



**నడిగూడెం మార్చి 24, ప్రజా జ్యోతి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు సోమవారం నడిగూడెం అమరవీరుల భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశం రేఖ తిరుపతి అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశాన్ని ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి 15 మాసాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క హామీ అమలు జరగలేదని ఆయన విమర్శించారు జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా సర్వే చేసి సమస్యల పైన స్థానిక తహసిల్దార్ గారికి సమస్యలు విన్నవించిన కనీసం పరిష్కరాలు చెప్పలేదని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వచ్చిన హామీలు అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామాల్లో అనేక సమస్యలు ఆపస్కృతం ఉన్నాయని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల సాధన కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేలాదిగా ప్రజలు దరఖాస్తులతో రావాలని ఆయన పిలుపునిచ్చారు జిల్లా వ్యాప్తంగా కరువు సమస్యలు ఏర్పడ్డాయని మంచినీరు త్రాగునీరు సమస్య తీవ్రమవుతుందని ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు సమస్యల సాధన కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడి లో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులకు కోరుట్ల శీను. వీరాంజనేయులు సంపత్ పిచ్చయ్య కేశ గాని భద్రయ్య వీరబోయిన సైదులు ఎస్ కె లతీఫ్ బాబు తదితరులు పాల్గొన్నారు....

# భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



**ఆలేరు, మార్చి 24(ప్రజా జ్యోతి):** విప్లవ యోధుడు, కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆలేరు మండలం మందనపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ ఈ కార్యక్రమానికి హాజరై భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్ లు మాట్లాడుతూ భారతీయులను బ్రిటిష్ దోపిడీ, పీడనల నుంచి విముక్తి చేయడం విప్లవ ద్వారానే సాధ్యమని భావించిన భగత్ సింగ్, తన అనుచరులు కామ్రేడ్ రాజ్ గురు, సుఖ్ దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరులతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ త్యాగమూర్తి అని కొనియాడారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో ఆయన సామ్రాజ్యవాదాన్ని కూల్చి, భారతీయులకు విముక్తి కలిగించాలనే లక్ష్యంతో పోరాటం కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ప్రజాసంఘాల నాయకులు తమ్మడి అంజయ్య, కడకంచి సత్యనారాయణ, ఆర్. ఉదయ్, ఎలగందుల సిద్దు లు, పద్మ శశిరేఖ, తమ్మడి ఉమా, పద్మ సుస్మిత, సిరిమర్తి శాంతమ్మ, దార భాస్కర్, శ్రీను, కుర్ర మార్కండేయ, కడకంచి అంజయ్య, కడకంచి బీరయ్య, కడకంచి రమేష్, సుంచు రాములు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవిందు పరమేష్, కొమ్మిడి నరసింహారెడ్డి, కర్రే సత్తయ్య, పద్మ కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

## బకాయిలపై స్పందించని మీనా ఇంజనీరింగ్ కాలేజ్ ని సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు



**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):** మూడేళ్లుగా పెద్ద మొత్తంలో ఆస్తిపన్ను చెల్లించకుండా కొనసాగుతున్న మీనా ఇంజనీరింగ్ కాలేజ్ ని సోమవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశంతో కొద్దిరోజులుగా మిర్యాలగూడ పట్టణంలో పన్ను వసూళ్లపై దృష్టి సారించిన మున్సిపల్ అధికారులు మొండి బకాయి దారులను గుర్తించి రెడ్ నోటీసులు అందజేశారు. మీనా కాలేజ్ యాజమాన్యం గత మూడేళ్లుగా సుమారు 10,26,864 రూపాయలు బకాయి పడగా నోటీసులు అందజేయడంతో ఇటీవల కేవలం రెండు లక్షలు చెల్లించి గడువు పెట్టారని కమిషనర్ యూసఫ్ తెలిపారు. గడువు దాటిపోయినను బకాయి పన్ను 8,26,864 చెల్లింపులో నిర్లక్ష్య ంగా వ్యవహరిం చడంతో నిబంధనలు మేరకు మున్సిపల్ అధికారులు సిబ్బంది కాలేజీని సీజ్ చేశారు.

# డ్రగ్స్‌సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-విద్యార్థిని విద్యార్థులకు పోలీసు కళా బృందంతో అవగాహన**

**-ఎస్సై ముత్తయ్య**



**హుజూర్ నగర్, మార్చి 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు డ్రగ్స్ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హుజూర్నగర్ ఎస్సై ముత్తయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రీన్ గుడ్ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నరాలపై పోలీస్ కళాకారుల బృందంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజు రోజుకి సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని పాఠశాలలో కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్లు ఉపయోగించేటప్పుడు సైబర్ నేరగాల వలలో పడొద్దని అదేవిధంగా డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్లలో వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోకూడదని అలా పెట్టుకున్నట్లైతే సైబర్ నెరగల వలలో చిక్కుకుంటారని అన్నారు. సైబర్ నేరగల వలలో చిక్కుకున్నట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం పోలీసు కళా బృందం వారిచే సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఉడ్ పాఠశాల ప్రిన్సిపల్ తుమ్మ మర్రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె మరయ్య, హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్, కానిస్టేబుల్ జహీరుద్దీన్, వినోద్, ఉపేందర్, హెూం గార్డ్ విజయ్, పోలీస్ కళాబృందం యల్లయ్య, గోపయ్య, గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్- చలో హైదరాబాద్



**గుండాల మార్చి 24(ప్రజా జ్యోతి)** యాదాద్రి జిల్లా గుండాల మండలం గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో దేవేందర్ రావుకు మల్టి పర్పస్ వర్కర్ చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది పర్మనెంట్, జీవో నెంబర్ 51 సవరణ, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, ట్రెజరీలో నిలిచిన ఆరు నెలల బకాయి వేతనాల విడుదల, పలు సమస్యల పరిష్కారానికై నేడు ఛలోహైదరాబాద్ కార్యక్రమంలోపాల్గొంటున్నామని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ జేఏసీ చైర్మన్ ఇటుకల పరుశరాములు, సోమయ్య, మహేష్, మల్లేష్ బుచ్చమ్మ, మదిన్, ప్రభాకర్, రాములు, శ్రీనివాస్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24, (ప్రజాజ్యోతి) :** సంస్థ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఇటీవల మరణించారు. ఆయన దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000 రూపాయలు చేసిన సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, రైతు సంఘం అధ్యక్షుడు జెక్కిడి ఆదిరెడ్డి, నాయకులు ఉప్పల శ్రీనివాస్, చిలివేరు శంకర్, చింతకింది ఉష, సికీల మెట్ల ప్రభాకర్, బొమ్మగాని రమేష్, ఎర్రోళ్ల లింగస్వామి, పేరే రమేష్, ఎర్రోళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చెస్, క్యారమ్ పోటీలకు విశేష స్పందన

**ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో రెండవ రోజు పోటీలు విజయవంతం**

**విజేతలకు బహుమతులు అందజేస్తున్న పూల నాగయ్య**



**ఆలేరు, మార్చి 24(ప్రజా జ్యోతి):** నెహ్రూ యువ కేంద్ర, భువనగిరి సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెస్, క్యారమ్ పోటీలు రెండవ రోజు విజయవంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు మంద సోమరాజు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ ప్రాంతంలో క్రీడాకారుల అభివృద్ధి కోసం ఫ్రెండ్స్ క్లబ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. క్రీడాకారులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.చెస్ పోటీల విజేతలు ప్రథమ బహుమతి: చంద్రతేజ్ (జే ఎం జె) రెండవ బహుమతి: రేవంత్ (ఏకశిలా),క్యారమ్ పోటీలు:ప్రథమ బహుమతి: సూర్య ప్రకాష్, రెండవ బహుమతి: రేవంత్ కు దక్కగాబాలికల విభాగం లో క్యారమ్ పోటీలు:ప్రథమ బహుమతి: తాసిల్ రెండవ బహుమతి: హాస్య లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సల్లూరి సిద్దులు (రెవెన్యూ డిపార్ట్మెంట్ రిటైర్మెంట్ అధికారి, జనగామ) హాజరై క్రీడాకారులను అభినందించారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య సమావేశానికి అధ్యక్షత వహించగా,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల చంద్రకుమార్, యాట సందీప్, శివకుమార్, దార కర్ణాకర్ తదితరులు హాజరయ్యారు.

# ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

**అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు**

**టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు**





**కోదాడ టౌన్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి):** ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో గల మసీదు లో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలువిజయవంతం కావాలన్నారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న కందుల కోటేశ్వరరావును ఈ సందర్భంగా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి, కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లు వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, చిత్తలూరి శివయ్య, కొండల్ రెడ్డి,బొజ్జమియా, ధావల్, కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవాలయం చైర్మన్ గా అంబటి రామకృష్ణ రెడ్డి



**చింతలపాలెం మార్చి 24 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయ దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఆలయ ఆవరణలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, ఈవో లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గూడెపు వెంకటేశ్వర్లు అంబటి రామకృష్ణారెడ్డి ని చైర్మన్ గా ప్రతిపాదించగా కారంగుల వీరస్వామి బలపరిచారు. ఆలయ చైర్మన్ గా అంబటి రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ధర్మకర్తలుగా గూడుపు వెంకటేశ్వర్లు, ఎగుటి నాగరాజు, కారంగుల వీరస్వామి, చింతిరాల సైదమ్మ ప్రమాణస్వీకారం చేసారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని, ఇప్పటికే షెడ్ ఫ్లోరింగ్ కి ఎస్టిమేషన్ వేయించామని మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోర్తాల సితారెడ్డి, శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దొండపాటి వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు వీరబాబు, కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య, నరేందర్ రెడ్డి, సురేందర్, నాగరాజు, లచ్చిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

# బాలనాగమ్మ నాటకం పోస్టర్ల ఆవిష్కరణ



**మఠంపల్లి మార్చి 24 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రం లోని బొడ్రాయి సెంటర్ వద్ద ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఆగ్నేష్ అమ్మ, బాలశౌరయ్య నాట్య కళామండలి జ్యోతి ప్రకాష్ యోజన నాట్య కళామండలి సంయుక్తంగా ఈ నెల 28న రాత్రి 8 గంటలకు అలనాటి చారిత్రక జానపద పద్య నాటకం బాలనాగమ్మ నాటకం కరపత్రాలను నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షులు భువనగిరి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ బాబు మాట్లాడుతూ మఠంపల్లి బొడ్రాయి సెంటర్లో సుమారు 50 సంవత్సరాల తర్వాత ఆంధ్ర ,తెలంగాణ సీనియర్ కళాకారుల మేల వెంపుతో ఈ నాటకం ప్రదర్శించడం జరుగుతు ఒదని తెలిపారు కళాకారులు కళాభిమా నులు తరలివచ్చి నాటకాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రంగస్థలం కళాకారులు థామస్ రెడ్డి, బివి రామారావు, జూలు వెంకటేశ్వర్లు, జాల కిరణ్, మల్లెబోయిన గోపయ్య, షేక్ ఖాసిం, భువనగిరి జోసు, ధర్మయ్య గౌడ్, జయభారత్ రెడ్డి, ఎస్ కే సైదులు, నాగ బ్రహ్మాచారి, వంగవీటి నాగేశ్వరరావు,నాగరాజు, బాణోతూ బాబు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు 100 మంది సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులలో ఏప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు ,భూ సమస్యలు, పెన్షన్ మంజూరి, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలపై వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజావాణి దరఖాస్తులు అన్ని స్థాయిలలో జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకి తెలియజేయాలని చెప్పారు. “దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా ఇదివరకే ఆదేశించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 10 మీటర్ల లోతున వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని, చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగుండ్ల లో చేపట్టే పనులు ఇతర గిరిజన గ్రామాలలో చేపట్టే విధంగా మోడల్ గా నిలవాలని చెప్పారు. 52 గిరిజన గ్రామాలలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇతర అధికారులు ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు.



# ఈ నెల 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు....**



**మోతె మార్చి 24( ప్రజా జ్యోతి ):** ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న సూర్యాపేట కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మోతె మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వెంటనే స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. మోతె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ పరిధిలో ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పింఛన్లు, రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో ప్రారంభించి అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. అనేక గ్రామాలలో, ఆవాసాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాం నాయక్, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్,బూడిద లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు వెలుగు మధు చేగువేరా, బానోతు వెంకన్న, చెరుకు శ్రీను, బానోత్ రమేష్, శీలం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్



**కోదాడ రూరల్ మార్చి 24 (ప్రజా జ్యోతి )** ఇఫ్తార్ విందులో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, మరియు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్, సహాయ కార్యదర్శి నూకప గు గోపాలకృష్ణ , లక్ష్మణ్ , డాక్టర్ షాకీర్ పాషా రసూల్ నాగుల్ , సల్మాన్‌తోటి జర్నలిస్టు షేక్ నజీర్ తన నివాసంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో అంజన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ముస్లిం సోదరలు కఠోరమైన దీక్షను భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు.హిందూ ముస్లిం భాయి భాయి అని అన్నారు.ముస్లింల ఏ పండుగలోనైన నేను కచ్చితంగా పాల్గొంటానని అదేవిధంగా హిందువుల ఏ పండగకైనా తోటి మైనార్టీ సోదరులకు నేను ఆహ్వానం పలుకుతానన్నారు. ముందుగా నా ముస్లిం తమ్ముళ్లకు అక్కలకు చెల్లెళ్లకు అందరికీ (రంజాన్ పండుగ ) శుభాకాంక్షలు తెలియజేశారుఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మిత్రులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు




# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలు



**కోదాడ టౌన్, మార్చి 24 (ప్రజా జ్యోతి):** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతి కలని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హిందూ ముస్లింలు ఐకమత్యతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజా, షేక్ మౌలాలి,గౌని శ్రీనివాస్ గౌడ్, ఒంటి పులి శ్రీను, అలవాల వెంకట్, కృష్ణయ్య, రాజన్న, లిక్కీ మోహన్ రావు, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హెర్నియా,ఆస్తమాతో వ్యక్తి మృతి

**నిడమనూరు, మార్చి 24(ప్రజాజ్యోతి):** హెర్నియా,ఆస్తమాతో షేక్ సలాం(50)వ్యక్తి మృతి చెందిన సంఘటన నిడమానూరు మండల పరిధిలోని నందికొండవారి గూడెం గ్రామ శివారులో సోమవారం ఉదయం చోటు చేసుకుంది.స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ సీతారాంపురానికి చెందిన షేక్ సలాం (50) వ్యక్తి గతంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ నందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేసి మానేసినాడు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధ్యవర్తిగా ఉంటూ వ్యవసాయ భూములు కొనుగోలు,అమ్మకాలు వ్యాపారం చేస్తుండేవాడు. తను కొద్ది రోజులుగా హెర్నియా, ఆస్తమా వ్యాధులతో ఇబ్బంది పడుతూ ఉండేవాడు. నిడమానూరు మండలం నందికొండవారి గూడెం గ్రామ శివారులోని గల కంభంపాటి వెంకట్ రెడ్డి బత్తాయి తోట అమ్మకం చేస్తున్నాడుని తెలిసి ఆదివారం తోట వద్దకు తన పల్సర్ బైక్ తో వెళ్ళి వచ్చి తోట గురించి ఎంక్వయిరీ చేసినాడు. ఆదివారం సాయంత్రం మృతుడికి ఉన్న హెర్నియా, ఆస్తమా వల్లన వచ్చిన ఆయాసం ఇబ్బంది పెడుతూ చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో మృతుడు ఆదివారం సాయంత్రం సుమారు ఆరున్నర గంటల సమయంలో 108కు కాల్ చేసి నాకు అస్తమ ఉంది.. ఆయాసం వస్తుంది.ఊపిరి ఆడుత లేదు నాకు హెర్నియా సమస్య కూడా ఉంది అని 108 సిబ్బందికి చెప్పినాడు.. వెంటనే 108సిబ్బంది వాళ్ళు నందికొండ వారి గూడెం వచ్చి అక్కడికి వచ్చేసరికి ఇతను ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం..లొకేషన్ దొరకపోవడంతో వారు తిరిగి వెళ్ళి పోవడంతో కంభంపాటి వెంకట్ రెడ్డి బత్తాయి తోట ముందు ఉన్న బాటలో షేక్ సలాం మరణించాడు. తెల్లవారుజామున చుట్టుపక్కల రైతులు గమనించి షేక్ సలాం మృతి చెందాడని తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించినారు. మృతుడి కొడుకు షేక్ సోఫియాన్ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# బిజెపి వైపుయువత అడుగులు రావికుంట తండా గ్రామం నుండి బిజెపిలో చేరిన గ్రామ నాయకుడు మధు



**మోతె మార్చి 24( ప్రజా జ్యోతి):** సోమవారం మోతె మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్ అద్వర్యంలో రావికుంట తండ గ్రామ నాయకుడు భూక్య మధు బిజెపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని బడుగు బలహీన వర్గాలకు బిజెపి పెద్దపీట వస్తుందని రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోనూ గ్రామంలోనూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ నంబర్ బానోత్ శ్రీను నాయక్ , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకొని యువకుడు మృతి



**మోతె మార్చి 24( ప్రజా జ్యోతి ):** మోతె మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన ధరావత్ సైదులు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే ధరావత్ మ్యాంగా సామ్య వయసు (50) కుమారుడైన ధరావత్ సైదులు వయసు(26) కులము లంబాడి చివ్వెంల మండలము చుంగల్ తండా గ్రామానికి ఇంద్రజతో వివాహం జరిగింది.వారి వైవాహిక జీవితంలో ఒక కుమారుడు కుమార్తె విజయ వయస్సు(5) అన్వేక వయస్సు(3)సుమారు9 నెలల క్రితం ఆమె తన పిల్లలతో కలిసి తన తల్లి ఇంటికి వెళ్ళింది.సైదులు మద్యానికి బానిస అయ్యా.22వ తారీకు రాత్రి 8 గంటలకు తన భార్య గ్రామానికి వెళ్లాలని తన తల్లి దగ్గర కొంత డబ్బులు తీసుకొని బయటకు వెళ్ళాడు.మరుసటి రోజు 23 తారీకున సైదులు మృతి చెందాడు అని బుర్కచర్ల గ్రామస్తుడు నిమ్మర బోయిన రయ్యతల్లిదండ్రులకు సమాచారం అందించగావెంటనే మృతి చెందిన ప్రదేశానికి బాయి ఒడ్డున మృతదేహం చూడగా చేపలు కరచి సైదులునోరు కండ్లు చెవులు శరీరంపై చేపలు చేసిన గాయాలు ఉండటంతో తల్లిదండ్రులు బంధువులు అనుమానాలు ఏమీ లేవని చెప్పడంతో వారి నిర్ణయం మేరకు మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయటం జరిగిందిని తెలిపారు.

## సరగడ కరుణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం




**భువనగిరి, మార్చ్ 24(ప్రజాజ్యోతి)**నవభారత్ యూత్ అసోసియేషన్ నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో కిరణ్ గారు మాట్లాడుతూ టీబీ వ్యాధి సోకిన వాళ్ళు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదు ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు టీబీ పరీక్ష చేయించుకోవాలి వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తున్న మందులతో పాటు ప్రతి నెల 1000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వ్యాధి విముక్తులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు, అనంతరం రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ కిరణ్ గారు, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, టీబీ సూపర్వైజర్ గిరి, డ్యూటీ డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది యూత్ సభ్యులు అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పావార్ ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**రూరల్ సీఐ రాజశేఖర్**

**పెన్ పహాడ్, మర్చి 24(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సోమవారం సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ మరియు స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, యువత లక్ష్యాలను సాధించే దిశగా, సీసీ కెమెరాలపై అవగాహన, ఇంటర్ క్యాస్ట్ వివాహాలు, క్యాస్ట్ బెస్ట్ దురాచారాల అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ పోలీసులు చేస్తున్న కృషిని గుర్తు చేశారు. పోకిరీల ఆట కట్టించడానికి మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ-టీమ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, మురళి, కానిస్టేబుల్ మహేష్, భీమేష్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**గడిచిన సంవత్సర కాలంలో వివిద కేసుల్లో ఒకరికి ఉరి శిక్ష, 17 మందికి జీవిత ఖైదు**

**నిందితులకు శిక్ష పదేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు**







**నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. గడిసిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయం అని అన్నారు.ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 58 ధరఖాస్తులు

**- చివరి వ్యక్తి కి సంక్షేమ పథకాలు అందాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 24(ప్రజాజ్యోతి):**ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు ప్రజా సమస్యలను తీర్చటంలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారని ఇలాగే ఎల్లపుడు విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ కి 9 ధరఖాస్తులు,పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు మిగిలిన 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,డి యమ్ హెచ్ ఓ అశోక్,డి పి ఓ యాదయ్య,డి ఈ ఓ అశోక్,సి పి ఓ కిషన్,సంక్షేమ అధికారులు లత,శంకర్,జగదీశ్వర్ రెడ్డి,అధికారులు,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో ఒక మోడల్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు

## - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 24(ప్రజాజ్యోతి)**:సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు మహిళ,శిశు,దివ్యాంగుల వయేవృద్దుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక మోడల్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ప్రత్యేక నూతన ఫ్రీ స్కూల్ సిలబస్ ప్రకారం చెబుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.సిడిపిఓలు చేయవలసిన సంక్షేమ,ఉమెన్ వెల్ఫేర్ పై పలు సూచనలు చేశారు.అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్,డ్రింకింగ్ వాటర్,రిపేర్లు తొందరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ కొరకు ప్రతిపాదనలు రెడీ చేయాలని తెలిపారు.ట్రాన్జెండర్స్ కి వారి యొక్క జీవన విధానం మెరుగుపరచడానికి వారితో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.శ్యామ్,మేమ్ పిల్లలను సూపర్వైజర్స్ తప్పక పరిశీలించాలని తెలిపారు.వరకట్నం వేధింపులు,కిడ్నాప్ల మహిళలకు సంబంధించిన ఎలాంటి సంఘటనలు జరిగిన అక్కడకు మహిళ సాధికారిక అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహారావు సిడిపిఓలు,ఎసిడి పిఓ,డిసిపిఓ,సఖి సిఏ,ఎఫ్ఆర్ఓ,సంకల్ప కోఆర్డినేటర్లు,జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.